# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీత సుధాకర్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీత సుధాకర్ అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియంత పాలనను గద్దె దించే వరకు జైళ్లకు అక్రమ కేసులకు భయపడకుండా ప్రజల పక్షాన వుండి కొట్లడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని పేర్కొన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్నను చట్ట సభకు పంపియాల్సిన బాధ్యత పట్టభద్రులది అని కోరారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి ఓటర్ దగ్గరకు వెళ్ళి తీన్మార్ మల్లన్న గెలుపు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య, పెంట నవీన్, గోలి నందు, కస్తూరి భాస్కర్ పాల్గొన్నారు.

# విసీలలో బిసిలకు అవకాశం కల్పించాలి

## తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలకు నియమించే విసీల నియామకాల్లో బిసి లకు అవకాశం కల్పించాలని తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ యూనివర్సిటీ లో మెరుగైన నరుపాయాలు కల్పించాలని విద్యా వ్యవస్థ ను పటిష్ట పర్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా దోపిడీలను అరికట్టాలని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లో అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్‌తో పాటు వివిధ రకాల వస్తువులు ఎక్కవ ధరలు విక్రయించడం జరుగుతున్నది అన్నారు. 60 శాతం ముందుగానే అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టి స్కూల్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, మంచి నీటి వసతులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయదం కోసం అధికారులను ఆదేశించాలని కోరారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

## ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో విద్యార్థులను, సామాన్య ప్రజలను ఆర్థికంగా, ఇతర విధాలుగా ఆదుకునే నాయకుడు ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగాలు విడుదల చేయిస్తాడని అన్నారు. పట్టభద్రుల సమస్యలు తీరాలంటే, విద్యార్థులు, ప్రభుత్వ ప్రయివేట్ సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, చదువుకున్న మేధావులు, పట్టభద్రులు అందరు కలిసి భారీ మెజారిటీతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### - వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్

### - పులిపల్పుల క్లస్టర్ రైతు వేదికలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి అని పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ రైతులను కోరారు. శుక్రవారం మండలంలోని పులిపల్పుల క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో భూసార పరీక్షలపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. భూసార పరీక్షలు చేయించుకున్నట్లయితే కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. భూసార పరీక్షల వలన భూమిలోని లోపాలను తెలుసుకోని భూమికి కావలసిన ఎరువులను మాత్రమే వాడి అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. అలాగే ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. హరిత ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగా, జనుము, పిల్లి పెసర వంటివి వేసి భూమి సారాన్ని పెంచుకోవాలన్నారు. రైతులందరూ వానాకాలం సీజన్‌కు పచ్చిరొట్ట ఎరువులు వాడాలని కోరారు. రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వరంగంటి సుధాకర్, మల్లయ్య, దామోదర్, ముత్తయ్య, నరసింహ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యన్.జి.కాలేజీలో వాకర్స్‌ను కలిసిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమిందర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రతి పట్టభద్రులను నేరుగా కలిసి బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలాని ప్రతి బీజేపీ కార్యకర్తలు సంస్థగతంగా నేరుగా ఎమ్మెల్సీ ఓటరు దగ్గరకు వెళ్ళి మొదటి ప్రాధాన్యత కల్పించాలని అభ్యర్థించాలని నిరుద్యోగ యువతను ఈ కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందో విజ్ఞులైన నిరుద్యోగ పట్టభద్రులకు వివరించాలని కాంగ్రెస్ మోసపూరిత విధానాలను వివరిస్తూ నరేంద్ర మోదీ పాలనా అభివృద్ధి కార్యక్రమలను వివరించాలని ఎన్నికలు జరిగేవరకు విశ్రమించొద్దని కష్టపడి పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కచ్చితంగా బీజేపీ గెలుస్తుందని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి నల్లగొండ జిల్లా బీజేపీ కార్యాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు మల్కాజ్గిరి కాబోయే ఎంపీ ఈటెల రాజేందర్‌కి స్వాగతం పలికిన నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్.

# యాదాద్రి కొండ పై నూతన టాయిలెట్లు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రిశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహిళలకోసం నూతన టాయిలెట్లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం క్యూ కాంప్లెక్స్‌ ఉన్నప్పటికీ, అక్కడే పురుషుల టాయిలెట్లు కూడా ఉన్నాయి. వేరే చోట ఏర్పాటు చేయాలని ఇటీవల మహిళా భక్తులు ఈఓ భాస్కర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కొండపైన వీఐపీలు వాహనాలను పార్కింగ్ చేసే ప్రాంతంలో నూతనంగా ఐదు టాయిలెట్లు నిర్మిస్తున్నారు. వీటిని ఈనెలాఖరు నాటికి అందుబాటులో తీసుకురానున్నట్లు ఈఓ భాస్కర్ రావు వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం దృష్ట్యా దశలవారీగా మౌలిక వసతుల కల్పన కల్పిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయ తూర్పు రాజగోపురం ఎదుట గల ప్రదేశంలో ఆలయ సన్నిధిలో చేపట్టే ధార్మిక సంగీత సాహిత్య సభల నృత్య ప్రదర్శన నిర్వహణకు షెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

# నూతన ఎంపీపీ ఎన్నికకు లైన్ క్లియర్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎట్టకేలకు నూతన ఎంపీపీ ఎన్నికకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈనెల 24వ తారీఖున మండల కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నూతన ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ ఉంటుందని ఎంపీడీవో మునయ్య తెలిపారు. జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు దానికి సంబంధించిన నోటీసులను ఎంపీటీసీ సభ్యులకు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. కాగా మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అవిశ్వాస తీర్మానంలో పదవి కోల్పోవడంతో ఇన్చార్జి ఎంపీపీ బాధ్యతలను వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉండగా 7గురు అధికార పార్టీ కాంగ్రెస్ సంబంధించిన ఎంపిటిసి సభ్యులు ఉండగా నలుగురు టిఆర్ఎస్ పార్టీకి చెందినవారు. కొంతకాలంగా ఎంపీపీ పదవి కోసం ఎదురుచూస్తున్న తిరుగండ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు గండికోట రాజమణి హరికృష్ణకి మెజార్టీ ఎంపిటిసిల మద్దతుతో పాటు అధికార పార్టీ కాంగ్రెస్ సపోర్ట్ ఉండడంతో వారిని ఎంపీపీ పదవి వరించనుంది.

